# శాంతి

# SANTI

విశ్వమానవ సౌభ్రాతృత్వ సందేశము గల ఆధ్యాత్మిక మాసపత్రిక

జూన్/JUNE - 2022



ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్ తన్మయో భవేత్

ఏకం సత్ విప్రా బహుధా వదంతి

ఒకే సత్యము అనేక విధములుగా బ్రహ్మజ్ఞులచే చెప్పబడినది.

– ఋగ్వేద సంహిత

# శాంతి

# SANTI


విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక

స్థాపకులు : **పరమపూజ్య శ్రీస్వామి ఓంకార్‌జీ మహరాజ్**

సంపాదకులు : స్వామిని వినమ్రానంద

సంపుటి / **Vol. 98** జూన్/**JUNE - 2022** సంచిక/**No.6**


| వ.నెం. | విషయ సూచిక | పేజి నెం. |
|---|---|---|

| 1. | ప్రార్థన – శ్రీమదోంకార త్రికాలస్తోత్రము | 2 |
| 2. | ధ్యానము – స్వామి ఓంకార్ | 2 |
| 3. | శ్రీ ఓంకార్ ఆత్మకథ–అనువాదం:శ్రీమతి బొప్పన అరుణాదేవి | 3 |
| 4. | భీష్మ స్తవరాజము – శ్రీ మహాభారతము | 8 |
| 5. | శ్రీ తులసీ సర్వస్వము – జి.వి.యస్. సుబ్రహ్మణ్య శాస్త్రి | 13 |
| 6. | ఏమని పిలుతునురా – స్వామి ఓంకార్ | 17 |
| 7. | గురువాచక కోవై – మురుగనార్ | 19 |
| 8. | ఉచిత విద్యాసంస్థల కొనసాగింపు – ఒక అభ్యర్థన | 22 |
| 9. | కార్యక్రమములు, విరాళములు | 26 |



* ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి / రచయితలే బాధ్యులు కాని. సంపాదకులు కారు.



జీవిత సభ్యత్వం రూ. 1000/–లు సాలుసరి రూ.100/–

# ప్రార్థన

## శ్రీమదోంకార త్రికాల స్తోత్రము

### ప్రార్థన ద్వారా మనస్సు శాంతము పొందును

శ్లో॥ ప్రాతర్భజామి తరణిం తమసోనుదం తం
శాంత్యాశ్రమాంతరమునిం పరమం ప్రశాంతమ్ ।
రాగాది దోషరహితం సమదర్శినం తం
ఓంకార నామక మహం నత పారిజాతమ్ ॥

**భావము** ః శరణాగతులై, నమస్కరించిన భక్తుల పాలిటి పారిజాతకల్ప వృక్షమైన "శ్రీ ఓంకారులు" అను పేరుగల స్వామిని ఉదయమే భుజింతును. ఏలయనగా ఆ స్వామి ఉదయకాలపు సూర్యుడు లోకములయందలి తమస్సును (చీకటిని) తొలిగించునటులే జీవుల హృదయమునందలి అజ్ఞానాత్మకమైన తమోగుణమును తొలగింపజేయును. ఆ ఓంకార మునీశ్వరుడు శాంత్యాశ్రమమునందు వసించుచుండును. లోకశాంతినే ఆశ్రమముగా చేసికొని అందుండును. శాంతి కలవాడు కనుకనే ఆయన ఎల్లప్పుడును పరమ ప్రశాంతునిగా ఉండును. సూర్యునికైనను ఉదయాస్త సమయకాలముల యందు రాగము (ఎఱ్ఱతనము) ఉండును కాని ఈ స్వామి యందు రాగము మొదలగు దోషములుండవు. ఇక వస్త్రముల యందలి రాగము (ఎఱ్ఱతనము) అందురా! అది సర్వోత్కృష్టమైన వారి వైరాగ్య భావమునకు చిహ్నమే కాని, అది వారి యందలి దోషమునకు గుర్తుకాదు. సూర్యుడు ఎట్లు స్వపరభేదము లేక సర్వసముడై అన్ని ప్రదేశములకు తన వెలుగును ప్రసరింపజేయునో అట్లే ఈ స్వామి కూడా సర్వదేశముల యందును, సర్వ ప్రజలయందును, సర్వ మతముల యందును సమదృష్టి కల్గియుండును. అందువలనే ఈయనకు సమదర్శి అను నామము సార్ధకమైనది.

# ధ్యానము

**స్వామి ఓంకార్**

### దివ్య తేజస్సును గ్రహింతురు గాక

మోహమును పుట్టించెడి ఈ నామరూపాత్మక భౌతిక ఎండమావుల నుండి మనము వైదొలగి, కేవలము నిస్సంగుల మగుదుము గాక! మన సాంగత్యమెల్ల వేళల అంతర్జ్యోతితో పూజనీయమైన దివ్య స్వరూపునితో అబేధ్యమైన నిత్య సత్యముతో మన జీవిత గమ్యస్థానముతో సమస్త భూగోళముల కాధార భూతమైన దానితోనే మన సంసర్గము మన శరణ్యము కూడనైయుండుగాక!

మనంతట మనము సృజించుకొనియున్న ఆశ్రమములోని ఈ ప్రార్ధనా మందిరముల వంటి ఇసుకతో నిర్మించిన కోటలు (వ్యర్థపుటాలోచనలు) ఎంతగా మనలను ఆకర్షించినను, మోహింపజేసినను, వానిని సడలింపజేసికొని నామరూప రహిత పరంజ్యోతితో కోటి సూర్యప్రభతో మనము చేరిపోదుముగాక!

అబేధ్యమైన మన సౌఖ్యమును, మన పరిశుద్ధ హృదయములలోని నిశ్శబ్ధతలో నుండనిమ్ము! పూజనీయుడైన ఆ దివ్య తేజోస్వరూపునితో మనకు గల చేరికలోనే మన ఉత్తమమైన సౌఖ్యమున్నది. ఆ సౌఖ్యమంతయు మనకు మాత్రమే గాక సర్వేజనా స్సుఖినోభవంతు అన్నట్లుగా, అందరి సుఖముగా పరిణమించుగాక!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః హరి ఓం తత్ సత్ ఓం !

(శాంతి జూన్ 1985)

# శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామీజీ ఆత్మకథ

**అధ్యాయం - 39**

**మూలం : స్వామి ఓంకార్** **అనువాదం : శ్రీమతి బొప్పన అరుణాదేవి**

## ప్రేమ ద్వారా ఏదైన సాధించవచ్చు

### స్వామీజీలు - యోగినిలు

ఒకప్పుడు దట్టమయిన అడవి ప్రదేశము. చీకటిలో ఒంటరిగా నడవాలంటే క్రూర మృగాల వలన ప్రజలు భయపడిపోయిన ప్రదేశము, నేడు భగవంతుని ప్రత్యేకమయిన ఆశీస్సులతో, ఆయన అనుగ్రహంతో చాలా సుందరమయిన దేవతలు నివసించే ఉద్యానవనంగా మారిపోయింది. క్రూర మృగాల బదులుగా సాధు మహాత్ములు, వివిధ సంప్రదాయాలకు చెందిన మహానుభావులు దేవదూతల లాంటి అవధూతలు, యోగినిలు ఈ ప్రదేశంలో విహరిస్తున్నారు. బారులు తీరిన పెద్ద వృక్షాలు, సువాసనలు వెదజల్లుతున్న పూల మొక్కలు, ప్రశాంతమయిన వాతావరణంలో కుటీరాలు, మౌనంగా ధ్యానంలో గడిపే సాధకులు, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం, తూర్పు పడమర దేశాల వారందరికి శాంతిని ప్రసాదించే ఆశ్రమము నమ్మశక్యం కాని రీతిలో తయారయింది. వెంకటేశు చెప్పులు కుట్టుకునే భక్తుడు. చదువుకోనివాడు ఒకనాడు ఊహించిన విధంగా నిజంగానే ఆశ్రమం రూపుదిద్దుకుంది. అతను ఎప్పుడూ అంటూ ఉండేవాడు “స్వామీజీ! నాకు ఆశ్రమమంతా కుటీరాలతో నిండిపోయినట్లుగా కనిపిస్తుంది. చాలా పెద్ద పెద్ద భవంతులు, ఆశ్రమానికి నిరంతరాయంగా భక్తులు పెద్ద కార్లలో వచ్చి పోవటం కనిపిస్తోంది. ఆశ్రమానికి భక్తులు గుంపులు గుంపులుగా సుదూర ప్రాంతాల నుండి వెల్లువలా రావటం కనిపిస్తోంది” అనేవాడు.

తరుచుగా పాఠశాల విద్యార్థులు ఆశ్రమానికి విహారయాత్రకు వచ్చి భజనల్లో, ప్రార్థనల్లో పాల్గొనేవారు. పెద్ద గుంపులుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆశ్రమానికి వచ్చి శాంతి సందేశాలను విని ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొందేవారు. ఎన్నో కుటుంబాల వారు బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆశ్రమ కార్యక్రమాల్లో పాల్గొని ప్రార్థనలు, ధ్యానము చేస్తూ ఉండేవారు. కొన్ని సందర్భాల్లో భారతదేశమంతా యాత్రలు చేసే యాత్రీకులు సైతం వారి యాత్రల్లో భాగంగా శాంతి ఆశ్రమాన్ని దర్శించి ఆధ్యాత్మిక లాభాన్ని పొందేవారు. ఆశ్రమాన్ని వారు పరమ పవిత్రమయిన పుణ్యక్షేత్రంగా భావించేవారు. బజారులో డబ్బులు పెట్టి కొనుక్కోలేని అనంతమయిన శాంతిని వారు ఆశ్రమంలో పొంది ఆనందించేవారు.

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీ స్వామి శివానంద మహరాజ్, ఎవరయితే దివ్య జీవన సంఘాన్ని స్థాపించారో ఆ మహనీయుడు, పవిత్రాత్మ స్వరూపులు ఆశ్రమాన్ని ఆశీర్వదించుటమే కాకుండా చాలాసార్లు శాంతి ఆశ్రమంలో నివసించి వారు మహాసమాధి చెందే వరకు కూడా శాంతి ఆశ్రమంతో సత్సంబంధాలు కొనసాగించారు.

వారు దివ్య జీవన సంఘాన్ని హిమాలయాల్లోని రిషికేశ్‌లో స్థాపించక పూర్వమే శాంతి ఆశ్రమము అదృష్టం వలన ఆ మహాత్ముడు ఇక్కడ తపస్సు చేశారు. ప్రార్థనలు, ధ్యానము చేసుకొనేవారు. ఇప్పుడు దివ్య జీవన సంఘానికి ప్రపంచవ్యాప్తంగా అనేక శాఖలున్నాయి. వారు ఎంతో సాధారణంగా జీవించేవారు. ప్రేమమూర్తి, చిన్న పిల్లవాడిలా పవిత్రమయిన మనస్సు కలవారు. ఆయన నన్ను తన శరీరంలో భాగంలాగా భావించి ప్రేమించేవారు. ఒకసారి వారు ఆశ్రమంలో ఉన్నప్పుడు చిన్నపిల్లవాడు తల్లిని అడిగినట్లుగా “స్వామీజీ! ఈ రోజు మనం ఇడ్లీలు తిందామా? దయచేసి వంట చేసే వ్యక్తితో చెప్పి తయారు చేయించండి” అని అడిగారు.

నేను ఎప్పుడూ వారి అవ్యాజ్యమయిన ప్రేమకి కరిగిపోయేవాడిని. ఆయన చాలా గొప్ప గాయకుడు. దివ్యత్వం నిండిన గానం వారిది. ఆత్మను పట్టి మేల్కొలిపే విధంగా వారి సంకీర్తనలు, భజనలు భక్తుల కోరిక మేరకు పాడేవారు. ఆ ప్రాంతంలోని భక్తుల కోరిక మేరకు చాలా ఉత్తేజకరమయిన సందేశాలను అందించేవారు. ప్రార్థనల, భజనలు, ధ్యానము, సత్సంగము మొదలయినవి చుట్టు ప్రక్కల ప్రాంతాల వారి కోరిక మేరకు, జమీందారుల ఉద్యానవనాలలో, పట్టణాలలో జరుగుతుండేవి. పవిత్రమయిన ఆత్మజ్ఞానం కలవారు ఎందరో వారిని ఆహ్వానిస్తూ ఉండేవారు. స్వామీజీ వందలమంది భక్తులను తన ఆధ్యాత్మిక ప్రవచనాలతో, భజనలతో, సత్సంగాలతో ఆకర్షించేవారు. అలాంటి సత్సంగాల్లో భక్తులు ప్రేమకొద్ది సమర్పించిన దక్షిణలను వారు వెంటనే శాంతి ఆశ్రమ అభివృద్ధి కోసం ఇచ్చి వేస్తుండేవారు. శాంతి ఆశ్రమాన్ని వారు తన స్వంత ఆధ్యాత్మిక గృహంలాగా భావించటము ఆశ్రమ అదృష్టము. పీస్ పత్రికలో వచ్చిన వ్యాసము ఆ రోజుల్లో వారి కార్యక్రమాల వివరాలను చక్కగా తెలియచేస్తుంది.

**శాంతి – ఫిబ్రవరి 1933 – మా శాంతి కార్యక్రమాలు**

క్రొత్త సంవత్సరంలో హిమాలయాల్లోని స్వర్గాశ్రమము నుండి శ్రీ స్వామి శివానంద గారు, వైద్యులు, రచయిత, మంచి వక్త, కవి, ఆధ్యాత్మికవేత్త మా ఆశ్రమానికి విచ్చేశారు. వారితో స్వామి స్వరూపానందజీ మరియు స్వామి ఆత్మానంద జీ కూడా వచ్చి శాంతి ఆశ్రమంలో వేదాంత గోష్ఠులు జరిపి ధార్మిక ప్రచారం చేయటంలో ఎంతో సహకరించారు. సత్సంగాలు, భజనలు, సంకీర్తనలు చేశారు.

వారి పవిత్రమయిన సందర్శనము వలన ఆశ్రమము చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు, ప్రజలు, భక్తి ప్రవాహంలో మునిగితేలారు. వారితో పాటుగా పరమపూజ్య స్వామి ఓంకారజీ గారు ఓంకార జపము కూడా తోడయింది. వారి శాంతి సందేశాలు భక్తులను ఆత్మానందంతో ముంచెత్తాయి. స్వామి ప్రణవానందజీ, సుశీలాదేవి, సోదరి బ్రోనిమన్, సోదరుడు సారంగపాణి, మన ఆశ్రమ భక్తుడు మేనేజరు మరియు సోదరుడు పూర్ణ చైతన్య, నారాయణ, సూర్యారావు మొదలయిన వారందరూ ఎంతో

శ్రద్ధగా, నిశ్శబ్దంగా వారికి సహకరించారు.

గ్రామస్థులకు ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని కల్గించటంతో పాటుగా వారికి అవసరమయిన వైద్య సదుపాయాలు, మందులు అందించబడ్డాయి. స్వామి శివానంద గారు అనారోగ్యంతో బాధపడేవారందరికి ఉచితంగా వైద్య సేవలు అందించటమే కాకుండా శాంతి ఆశ్రమానికి వచ్చి వారికి అవసరమయిన మందులు ఉచితంగా తీసుకువెళ్ళమని చెప్పి ఆహ్వానించారు.

గ్రామాల్లోని జమిందారులందరికి మేము ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాము. వారందరూ ఎంతో ప్రేమతో, హృదయపూర్వకంగా స్వాగత సత్కారాలు, సత్సంగాలు ఏర్పాటు చేశారు. లక్ష్మీనర్సాపురం రాణి గారు మరియు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఉదారంగా వారి సుందరమయిన ఉద్యానవనంలో ఈ పవిత్రమయిన సత్సంగాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఉత్సాహంగా సహకరించారు. సహకారాన్ని ఆశ్రమము ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుంది. శాంతానంద మౌని దేవి గారు కూడా అప్పటి నుండి వారు నిర్వహిస్తున్న బాలికల పాఠశాలకు తీసుకువెళ్ళి అక్కడి విద్యార్థినులతో వారి ప్రతిభా విశేషాలను ప్రదర్శింపజేసి మమ్మల్ని ఎంతగానో ఉత్తేజితులను గావించారు.

డి. శేషగిరి రావు పంతులు గారు, అలాగే ఆశ్రమ శ్రేయోభిలాషి అయిన మరొక భక్తుడు కలిసి కాకినాడలోని సత్యలింగం ఛారిటీ విద్యార్థుల పాఠశాలకు ఆహ్వానించి, చక్కని సత్సంగాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి బాలురు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి శివానంద గారి రామమంత్రాన్ని, స్వామి ఓంకార్ గారి శాంతి సందేశాలను విన్నారు. స్వామీజీలు ఇద్దరూ మంచి సోదరుల్లాగా వారు గుర్తించారు. మేము పాఠశాల అంతా తిరిగి చూచి చాలా సంతోషించాము. అలాగే కాకినాడ పట్టణంలోని అనేక గృహాలలో, సత్సంగాలు ఏర్పాటు చేసి సహకరించిన కొత్త వెంకటరత్నం గారు, శ్రీ పైడా రామకృష్ణయ్య గారు మొదలైన వారి సహృదయాన్ని ఆశ్రమము ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటుంది.

కొత్తపల్లి గ్రామస్థులు కూడా ఆహ్వానించి సత్సంగాన్ని ఏర్పాటు చేశారు. శాంతి సందేశాలు, ప్రేమ అందరికి అందించడానికి వారు చేసిన ప్రయత్నం మంచిది. గ్రామస్థులు ఎంతో గౌరంతో, ఆదరంతో, భక్తి శ్రద్ధలతో వేదాంత సత్యాలను గ్రహించారు. ఉపన్యాసకులు, సంకీర్తనలు అందించిన సందేశాల్లోని సారాన్ని అందుకున్నారు. తర్వాత ఉప్పాడ సముద్రపు ఒడ్డున, ఆరుబయట చక్కని సత్సంగం జరిగింది. సముద్రపు అలలు మాతో పాటుగా ఓంకారాన్ని జపించాయి. ఓం....ఓం....ఓం....

భగవంతుని కరుణ, ప్రేమ వలన నమ్మకమయిన స్నేహితుల ద్వారా వారి సహాయ సహకారముల ద్వారా శాంతి సందేశములు వ్యాప్తి చెందాయి. ఓం తత్సత్ ఓం.

స్వామి శివానంద గారు మా ఆశ్రమంలో నివసించిన రోజుల్లో జరిగిన ఒక సంఘటన గుర్తుకు వచ్చినప్పుడు నాకు చాలా ఆనందం కలుగుతుంది. ఇది మిగిలిన

జ్ఞాపకాలన్నింటి కన్నా మధురమయినది. వారి నిశ్శబ్దమయిన ధ్యానము, ఒంటరిగా నడవటము, ఎంతో ఉత్తేజపూరితమయిన సంకీర్తనలు, సంగీతము భజనల్లో మునిగితేలిపోతూ వారు నర్తించటం వీటన్నింటికన్నా విభిన్నమయినది.

వారు అనారోగ్యంతో ఉన్నప్పుడు నేను వారికి నేను వ్రాసిన 'బాధాబోధామృతం' అనే గ్రంథాన్ని మూడు భాగాలు ఇచ్చాను. తర్వాత నేను వారి కుటీరానికి వెళ్ళాను. వారు నేల మీద చాప పరచుకొని కాళ్ళు చాచుకొని పడుకుని ఉన్నారు. ఆయన నేను ఇచ్చిన గ్రంథాన్ని చదువుతూ పూర్తిగా అందులో లీనమయిపోయారు. వారు దాన్ని చదువుతూ ముఖ్యమయిన విషయాలను గుర్తులు పెడుతున్నారు. వారు అందులో ఎంతగా లీనమయిపోయారంటే నేను వారి పవిత్రమయిన ప్రదేశమయిన ఆ కుటీరంలోనికి ప్రవేశించటం కూడా గమనించలేదు. వారు తమ కళ్ళను పైకి ఎత్తి నన్ను చూడగానే చాలా సంతోషంతో లేచి నన్ను గాఢంగా కౌగలించుకున్నారు. ఆ విధంగా మేమిద్దరము ఎంతో ఆనందంగా, ఒకే విధమయిన ఆలోచనలు కల్గి ఉండేవారము. శరీరాలు రెండుగా ఉన్నప్పటికి మేమిద్దరము బుద్ధి, హృదయము, ఆత్మ ఏకంగా జీవించాము. నా వరకూ స్వామి శివానందగారు ఎప్పటికీ సజీవంగానే ఉన్నారు. నా అదృష్టము వలన వారి దివ్యమయిన గానామృతాన్ని, ఎంతో ఉత్తేజపూరితమయిన భక్తి రసముతో నిండిన వారి సంకీర్తనలు వినగలిగాను. వారి ఆత్మ సాక్షాత్కార స్థితిని దర్శించగలిగాను. అలాంటి భగవదనుభూతిని, దివ్యానుభవములను పొందిన పవిత్రాత్మ స్వరూపులు అయిన మహితాత్ములకు మరణము అనేది ఉండనే ఉండదు. దేహము నశించిపోవచ్చు గాక, కాని వారు ఎప్పటికీ సజీవంగానే ఉంటారు.

గతించిన ఏభై నాలుగు సంవత్సరాల కాలంలో ఆశ్రమానికి ఎందరో సాధు మహాత్ములు వచ్చారు. తోటపల్లి కొండల్లోని ఆశ్రమానికి, అలాగే విశాఖ కూడా వచ్చారు. పాత జ్ఞాపకాలను తవ్వుతుంటే ఒక యోగిని తన ప్రశిష్యులతో రెండు, మూడు పర్యాయాలు ఆశ్రమానికి వచ్చి ఆశీర్వదించిన విషయం గుర్తుకు వచ్చింది. ఆమె మహాజ్ఞాని, ప్రేమమూర్తి. ఆమె నడివయస్సులో ఉండేది. ఆమె తన శరీరాన్ని కేవలం ఒక పాత దుప్పటితో కప్పుకునేది.

ఒక పర్యాయం చిన్నమ్మ అనే యోగిని, నేను మామిడిచెట్టు నీడలో కూర్చున్నాము. నేను నా వేలితో నేల మీద ఏదో వ్రాస్తూ ఉన్నాను. అది బహుశా పవిత్రమయిన ఓంకారము కావచ్చును. అప్పుడు ఆ యోగిని నాతో ఇలా అన్నారు. "ఏమిటది? ఎందుకు వ్రాస్తున్నావు?" అది నాకు చాలా పెద్ద గుణపాఠం అయింది. సమాధి స్థితిని పొందాలి అని భావించేవారు. నిశ్చలంగా, నిశ్శబ్దంగా చలనరహితంగా, భావాతీతస్థితిలో పూర్తిగా లీనమయిపోవాలి.

మరొక పర్యాయం చిన్నమ్మ యోగిని గారు ఆశ్రమానికి వచ్చినప్పుడు జరిగిన సంఘటన అపూర్వమయినది. నేను ఎక్కువగా జ్ఞాన గుహలో గంటల తరబడి

ఒంటరిగా, నిశ్శబ్దంగా, చలనరహితంగా ధ్యానంలో కాలం గడిపేవాడిని. నేల మీద పడుకునేవాడిని. అలాంటి స్థితిలో నేను ఉండగా చిన్నమ్మ యోగిని గుహలోనికి వచ్చి నా పక్కన పడుకున్నదట. కొంతసేపటి తర్వాత ఆమె లేచి వెళ్ళిపోయింది. ఆ తర్వాత ఆమె తన శిష్యులతో అన్న మాటలు నాకు తెలిసాయి. "అతను తెలుసుకోవల్సిన విషయాలన్నింటిలో ఆరితేరినాడు" అది వినప్పుడు నా మనస్సు సంతోషంతో నిండిపోయింది. ఆమెకు నా పట్ల ఉన్న ప్రేమానురాగాలు ఆమె చేత అంత గొప్పగా నా గురించి మాట్లాడించాయి. నేను కేవలం భగవంతుని సేవకుడిని మాత్రమే. ఒక పరికరాన్ని.

చివరిగా సాధువులు, యోగినిలు గురించి చెప్పుకునేటప్పుడు మరొక సాధు మహాత్ముడి గురించి కూడా చెప్పాల్సి ఉంది. ఆయన స్వామి బ్రహ్మానంద పంజాబు నుండి వచ్చారు. కేవలం హిందీ భాష మాత్రమే మాట్లాడేవారు. ఆశ్రమాన్ని దర్శించడానికి వచ్చి కొన్ని రోజులు ఇక్కడే కుటీరంలో ఉండి ధ్యానంలో గడిపారు. ఆయన ఎన్నో సంవత్సరాలు పవిత్రమయిన హిమాలయాల్లో తపస్సు చేసిన మహనీయుడు. ఆయనని నేను గాని, ఆశ్రమవాసులు గాని ఎప్పుడూ మర్చిపోలేము. ఎందుచేతనంటే వారు కోయిల కూతలోని అంతరార్థాన్ని మాకు వివరించి చెప్పారు. మామిడి పూత వచ్చే కాలంలో ఆ పిట్ట చాలా మధురమయిన కంఠంతో కూత వేస్తుంటే అది ఆశ్రమమంతా ప్రతిధ్వనించేది. అలాగే ఆశ్రమం చుట్టూ ఉన్న కొండ కోనల్లో దాని మధురమయిన ధ్వని వినిపించేది. అది ఎంతో మధురంగా "పియూ కహన్, పియూ కహన్" అని పాడేది. దాని అర్థం "ప్రియతమా! నీవు ఎక్కడ ఉన్నావు? భగవంతుడు ఎక్కడ ఉన్నాడు?" అని అర్థమట.

దానికి సమాధానం మౌనంగానే వచ్చేది. "నీవు ప్రేమించే నీ ప్రియతముడు నీ హృదయంలోనే ఉన్నాడు. నీ నిర్మలమయిన పవిత్రమయిన మనస్సులోనే ఉన్నాడు". దానికి రెండవ సమాధానం ఆ పక్షి ఆత్మబంధువునుండి వచ్చేది.

**"కళ్ళు ఉన్నాయి. కాని అవి చూడలేవు. చెవులున్నాయి కాని అవి వినలేవు"**

ఆ పవిత్రమయిన మహానుభావుడు వివరించి చెప్పేవరకు మాకు ఆ పక్షికూతలోని అర్థం తెలియదు. వారు మా కళ్ళు తెరిపించారు. మూసుకుపోయిన యా చెవులు తెరుచుకున్నాయి. అప్పటిదాకా మేము కళ్ళుండి గుడ్డివారులా, చెవులండి చెవిటివారిలా ఉన్నాము. ఆ పక్షి పాడుతున్న పవిత్రమయిన పాటలోని అర్థం ఇప్పుడు మాకు బోధపడింది.

శాంతి ఆశ్రమాన్ని దర్శించి, ఆశీర్వదించిన మహాత్ములు, సాధుసంతులు, యోగినులు, స్వామీజీలందరికి ధన్యావాదాలు. భగవంతుని సృష్టిలోని మానవులందరికి పవిత్రమయిన పక్షులకు, భూమి, ఆకాశమునకు శుభమగు గాక!

# భీష్మ ఉవాచ

## శ్రీ మహాభారతము

### భీష్మ స్తవరాజము

**(గత సంచిక తరువాత)**

**ప్రాణానాం ధారదార్థామ యోఽన్నం భుంక్తే చతుర్విధమ్ ।**
**అంతర్భూః పచత్యగ్నిః తస్మై పాకాత్మనే నమః ॥** (73)

ప్రాణాలను రక్షించడానికి నాలుగు విధాలయిన అన్నం తింటూ, దేహంలో జఠరాగ్నియై, దాన్ని జీర్ణింపజేసే పాక రూపునకు నమస్సులు. (73)

వి॥ చతుర్విధమ్ = భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యములని అన్నం నాలుగు విధాలు.

**పింగేక్షణసటం యస్య రూపం దంష్ట్రానఖాయుధమ్ ।**
**దానవేంద్రాంతకరణం తస్మై దృప్తాత్మనే నమః ॥** (74)

పచ్చని రంగు కళ్లూ, జూలూ కలిగి, కోరలూ గోళ్లూ ఆయుధాలై రాక్షసరాజు హిరణ్యకశివుని సంహరించే దృప్తరూపుడయిన నరసింహునికి నమస్కారం. (74)

**యం న దేవా న గంధర్వాః న దైత్యా న చ దానవాః ।**
**తత్త్వతో హి విజావంతి తస్మై సూక్ష్మాత్మనే నమః ॥** (75)

ఆయనను దేవతలు కాని, గంధర్వులు కాని, దైత్య, దానవులు కాని తాత్త్వికంగా తెలుసుకోలేరు. అటువంటి సూక్ష్మరూపునకు నమస్కారం. (75)

**రసాతలగతః శ్రీమాన్ అనంతో భగవాన్విభుః ।**
**జగద్ధారయతే కృత్స్నం తస్మై వీర్యాత్మనే నమః ॥** (76)

సర్వవ్యాపకుడయిన భగవానుడు అనంతుని రూపంలో పాతాళానికి వెళ్లి, జగత్తునంతా ధరించాడు. ఆ వీర్య రూపునకు నమస్సులు. (76)

**యో మోహయతి భూతాని స్నేహపాశానుబంధనైః ।**
**సర్గస్య రక్షణార్థాయ తస్మై మోహాత్మనే నమః ॥** (77)

సృష్టి పరంపరను రక్షించడానికి ప్రాణులన్నిటినీ స్నేహమనే పాశాలతో మోహపెట్టే మోహరూపునకు నమస్కారం. (77)

**ఆత్మజ్ఞానమిదం జ్ఞానం జ్ఞాత్వా పంచస్వవస్థితమ్ ।**
**యం జ్ఞానేనాభిగచ్ఛంతి తస్మై జ్ఞానాత్మనే నమః ॥** (78)

కోశాలు అయిదింటిలో ఉన్న ఈ జ్ఞానమునే ఆత్మజ్ఞానమని తెలిసికొని, విద్వాంసులు ఆ జ్ఞానంతోనే ఆయనన చేరుతున్నారు. అట్టిజ్ఞాన రూపునికి నమస్కారం. (78)

వి॥ పంచకోశాలు = అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలు.

**అప్రమేయశరీరాయ సర్వతోబుద్ధిచక్షుషే ।**

**అనంతపరిమేయాయ తస్మై దివ్యాత్మనే నమః ॥** (79)

ఊహకు కూడా అందనంత శరీరమూ, అంతటా వ్యాపించే బుద్ధి, ఇంద్రియాలూ ఉన్నాయి. అంతేకాదు. ఆయనకు అంతులేనన్ని శబ్దాది విషయాలున్నాయి. అటువంటి దివ్యాత్మునకు నమస్కారం. (79)

**జటినే దండినే నిత్యం లంబోదరశరీరిణే ।**

**కమండలునిషంగాయ తస్మై బ్రహ్మాత్మనే నమః ॥** (80)

అతడు సదా జడలు, దండం, వేలాడేంత పొట్టకల శరీరమూ ధరిస్తాడు. అతని కమండలువే అతనికి అమ్ముల పొది. అటువంటి బ్రహ్మాత్మునకు నమస్కారం.(80)

**శూలినే త్రిదశేశాయ త్ర్యంబకాయ మహాత్మనే ।**

**భస్మదిగ్ధాంగలింగాయ తస్మై రుద్రాత్మనే నమః ॥** (81)

శూలం ధరిస్తాడు. దేవతల ప్రభువు. మూడు కనులుకల మహాత్ముడు. భస్మం పూసుకొన్న శరీరమే చిహ్నంగా కలవాడు. అటువంటి రుద్రరూపునకు నమస్కారం. వీ.సం.ఇచ్చటి 'భస్మదిగ్ధోర్ధ్వ లింగాయ' అని పాఠం ఉంది. (81)

**చంద్రార్ధకృతశీర్షాయ వ్యాలయజ్ఞోపవీతినే ।**

**పినాకశూలహస్తాయ తస్మా ఉగ్రాత్మనే నమః ॥** (82)

ఆయనకు అర్ధచంద్రుడు శిరసుమీద ఉన్నాడు. సర్పాలు యజ్ఞోపవీతంగా కలవాడు. షినాకమనే ధనుస్సునూ, శూలాన్నీ చేతిలో ధరించిన ఉగ్రరూపునకు నమస్కారం.(82)

**సర్వభూతాత్మభూతాయ భూతాదినిధనాయ చ ।**

**అక్రోధద్రోహమోహాయ తస్మై శాంతాత్మనే నమః ॥** (83)

సర్వప్రాణులకూ ఆత్మరూపు డతడు. ప్రాణుల జనన మరణాలకు కారణమైనవాడు. ఆయనలో క్రోధం కాని, ద్రోహం కాని, మోహం కాని లేవు. అటువంటి శాంతస్వరూపునకు నమస్కారం. (83)

**యస్మిన్సర్వం యతః సర్వం యః సర్వే సర్వతశ్చ యః ।**

**యశ్చ సర్వమయో నిత్యం తస్మై సర్వాత్మనే నమః ॥** (84)

సర్వమూ తనలోనే ఉన్నవాడు. అన్నీ తననుండే వస్తాయి. అన్నీతానే. అంతటా తానే. సదా సర్వమయు డతడు. అటువంటి సర్వాత్మునికి నమస్కారం. (84)

**విశ్వకర్మన్నమస్తేఽస్తు విశ్వాత్మన్విశ్వసంభవ ।**

**అపవర్గోఽసి భూతానాం పంచానాం పరతః స్థితః ॥** (85)

విశ్వకర్మా ! నమస్కారం. విశ్వాత్మా ! విశ్వసంభవా ! నిత్యముక్త స్వరూపా ! పంచభూతాలకూ ఆవల ఉండే దేవునకు నమస్కారం. (85)

**నమస్తే త్రిషు లోకేషు నమస్తే పరతస్త్రిషు ।**

**నమస్తే దిక్షు సర్వాసు త్వం హి సర్వమయో నిధిః ॥** (86)

మూడులోకాల్లోనూ ఉండే నీకు నమస్సులు. మూడులోకాలకూ ఆవల ఉండే నీకు నమస్సులు. అన్ని దిక్కులలోను ఉంటావు. సర్వమయమైన నిధిని నీవు. నీకు నమస్కారం. (86)

**నమస్తే భగవన్విష్ణో లోకానాం ప్రభవాప్యయ ।**

**త్వం హి కర్తా హృషీకేశ సంహర్తా చాపరాజితః ॥** (87)

విష్ణుభగవానుడా ! లోకాల ఉత్పత్తి వినాశాలకు కారణమైనవాడా ! హృషీకేశా ! నీవే కర్తవు, సంహర్తవు. పరాజయం ఎరుగని నీకు నమస్కారం. (87)

**న హి పశ్యామి తే భావం దివ్యం హి త్రిషు వర్త్మసు ।**

**త్వాం తు పశ్యామి తత్త్వేన యత్తే రూపం సనాతనమ్ ॥** (88)

మూడు లోకాల్లోనూ దివ్యమయిన నీ భావాన్ని చూడలేను. నీ సనాతన రూపం మాత్రం యథాతథంగా చూస్తున్నాను. (88)

**దివం తే శిరసా వ్యాప్తం పద్భ్యాం దేవీ వసుంధరా ।**

**విక్రమేణ త్రయో లోకాః పురుషోఽసి సనాతనః ॥** (89)

నీ శిరస్సు ఆకాశాన్ని, పాదాలు భూమినీ, విక్రమం మూడులోకాలనూ ఆక్రమించింది. అట్టి సనాతన పురుషుడవు నీవు. (89)

**దిశో భుజా రవిశ్చక్షుర్వీర్యే శుక్రః ప్రతిష్ఠితః ।**

**సప్త మార్గా నిరుద్ధాస్తే వాయోరమితతేజసః ॥** (90)

నీ భుజాలే దిక్కులు, సూర్యుడు కన్ను, నీ వీర్యమందు శుక్రుడు నిలుస్తాడు. అమిత తేజస్సు కల వాయు స్వరూపుడవు నీవే అయి ఆ పైని ఏడు మార్గాలూ నీవు నిరోధించావు. (90)

**అతసీపుష్పసంకాశం పీతవాససమచ్యుతమ్ ।**

**యే నమస్యంతి గోవిందం న తేషాం విద్యతే భయమ్ ॥** (91)

అవిసె పువ్వు వంటి రంగు కలిగి, పట్టుబట్ట ధరించిన అచ్యుతునికి నమస్కరించే వారికి భయమనేది కలుగదు. (91)

**ఏకోఽపి కృష్ణస్య కృతః ప్రణామః**
**దశాశ్వమేధావభృథేన తుల్యః ।**
**దశాశ్వమేధీ పునరేతి జన్మ**
**కృష్ణప్రణామీ న పునర్భవాయ ॥** (92)

కృష్ణునికి చేసిన ఒకే ఒక నమస్కారం పది అశ్వమేధయాగాలు చేశాక అవభృథస్నానం చేసినంత ఫలితం ఇస్తుంది. కాని కృష్ణునికి చేసిన నమస్కారంలో ఒక విశేషం ఉంది. దశాశ్వమేధాలు చేసినవాడు మళ్లీ జన్మిస్తాడు. కాని కృష్ణునికి నమస్కరించినవాడు మళ్లీ జన్మ ఎత్తడు. (92)

**కృష్ణవ్రతాః కృష్ణమనుస్మరంతః**
**రాత్రౌ చ కృష్ణం పునరుత్థితా యే ।**
**తే కృష్ణదేహాః ప్రవిశంతి కృష్ణమ్**
**ఆజ్యం యథా మంత్రహుతం హుతాశే ॥** (93)

కృష్ణ భక్తులై, నిద్రించినా లేచినా కృష్ణుని స్మరిస్తూ ఉండేవారు కృష్ణుని దేహం పొందుతారు. మంత్రంతో హోమం చేసిన నెయ్యివలె కృష్ణదేహు లయి కృష్ణునిలో ప్రవేశిస్తారు. (93)

**నమో నరకసంత్రాస రక్షామండలకారిణే ।**
**సంసారనిమ్నగావర్త తరికాష్ఠాయ విష్ణవే ॥** (94)

నరకభయం కలిగిన వారికి కృష్ణుడు రక్షణ చక్రం ఏర్పరుస్తాడు. సంసారం అనే నదుల సుడులలో చిక్కుకొన్న వారికి చుక్కాని అయిన విష్ణువునకు నమస్సులు.(94)

**నమో బ్రహ్మణ్యదేవాయ గోబ్రాహ్మణహితాయ చ ।**
**జగద్ధితాయ కృష్ణాయ గోవిందాయ నమో నమః ॥** (95)

బ్రహ్మణ్యులకు దేవుడూ, గోబ్రాహ్మణులకు హితుడూ అయి, లోకానికంతకూ హితంచేసే కృష్ణునకు, గోవిందునకు నమస్కారం. (95)

**ప్రాణకాంతారపాథేయం సంసారోచ్ఛేదభేషజమ్ ।**
**దుఃఖశోకపరిత్రాణం హరిరిత్యక్షరద్వయమ్ ॥** (96)

హరి అనే రెండక్షరాలు అడవిలో వెళ్లే ప్రాణులకు దారిలో ఖర్చు చేసికొనే ధనం వంటివి. సంసారమనే రోగాన్ని పొగొట్టే మందు. దుఃఖం నుండి రక్షిస్తాయి. (96)

**యథా విష్ణుమయం సత్యం యథా విష్ణుమయం జగత్ ।**
**యథా విష్ణుమయం సర్వం పాప్మా మే నశ్యతాం తథా ॥** (97)

సత్యం విష్ణుమయ మయినట్లుగా, జగత్తు విష్ణుమయ మయినట్లుగా, సర్వమూ విష్ణుమయమే అయినట్లు నా పాపం కూడా అలాగే నశించుగాక. (97)

**త్వాం ప్రపన్నాయ భక్తాయ గతిమిష్టాం జిగీషవే ।**
**యచ్ఛ్రేయః పుండరీకాక్ష తద్ధ్యాయస్వ సురోత్తమ ॥** (98)

నిన్ను శరణువేడిన భక్తుడిని నేను. అభీష్టమయిన గతిని పొందాలని అనుకొంటున్నాను. నాకు ఏది శ్రేయస్కరమో దాన్ని నీవే ధ్యానించు కృష్ణా! (98)

**ఇతి విద్యాతపోయోనిః అయోనిర్విష్ణురీడితః ।**

**వాగ్యజ్ఞేనార్చితో దేవః ప్రీయతాం మే జనార్దనః ॥** (99)

ఆయన విద్యకూ, తపస్సుకూ జన్మస్థానం కాని ఆయనకు ఎవరూ జన్మనివ్వలేరు. ఆ విష్ణువు ఇపుడు వాక్కు అనే యజ్ఞంతో ఆరాధింప బడినాడు. నన్ను జనార్దనుడు అనుగ్రహించుగాక. (99)

**నారాయణం పరం బ్రహ్మ నారాయణపరం తపః ।**

**నారాయణః పరో దేవః సర్వం నారాయణః సదా ॥** (100)

నారాయణుడే పరబ్రహ్మ. తపస్సు అంతా నారాయణపర మయినది. నారాయణుడే పరమదైవం. సదా నారాయణుడే సర్వమూను. (100)

**వైశంపాయన ఉవాచ :-**

**ఏతవదుక్త్వా వచనం భీష్మస్తద్గతమానసః ।**

**నమ ఇత్యేవ కృష్ణాయ ప్రణామమకరోత్తదా ॥** (101)

వైశంపాయనుడు చెపుతున్నాడు. ఇలా చెప్పి భీష్ముడు కృష్ణుని మనసులో నిలుపుకొని 'నమస్కారం' అని కృష్ణునికి నమస్కారం చేశాడు. (101)

**అభిగమ్య తు యోగేన భక్తిం భీష్మస్య మాధవః ।**

**త్రైలోక్యదర్శనం జ్ఞానం దివ్యం దత్త్వా యయౌ హరిః ॥** (102)

భీష్ముని భక్తిని యోగమార్గంలో తెలుసుకొని కృష్ణుడు అతనిని యోగమార్గంలోనే చేరుకొని భీష్మునికి 'మూడులోకాలూ దర్శింపగల దివ్యజ్ఞానం' ఇచ్చి మళ్లీ తనలో తాను చేరాడు. (102)

వి॥ ధర్మరాజు వచ్చేటప్పటికి కృష్ణుడు భీష్ముని ధ్యానిస్తున్నాడు. కొద్దిసేపు అయ్యాక ధర్మరాజును చూశా డని భావం

**(యం యోగినః ప్రాప్తవియోగకాలే**
**యత్నేన చిత్తే వినివేశయంతి ।**
**స తం పురస్తాద్ధరిమీక్షమాణః**
**ప్రాణాన్ జహౌ ప్రాప్తఫలో హి భీష్మః) ॥**

యోగులంతా ప్రాణం విడిచే సమయంలో ప్రయత్నించి శ్రీహరిని చిత్తంలో ప్రవేశపెడతారు. కాని భీష్ముడు ఎదుటనే కృష్ణుని చూస్తూ ప్రాణాలను విడిచాడు. భీష్ముడికి మోక్షఫలం ఇపుడే దక్కింది.

సమాప్తం

ధ్యానమును, మంత్రజపమును, యోగాభ్యాసమును, ఇంద్రియ నిగ్రహమును, ఉపాసించు వారును, పండితులు, ధీరులు, ధార్మిక పరాయణులు కోట్లకొలది దొరకుదురుగాని పవిత్రవంతు డొక్కడు దొరకుట దుర్లభవము.

**– సంత్ తులసీ దాసు**

# శ్రీ తులసీ సర్వస్వము

జి.వి.యన్.సుబ్రహ్మణ్య శాస్త్రి

## తులసి ద్వారా మనస్సు పరిశుద్ధమగును

శ్లో॥ ధాత్రీఫలంచ, తులసీ మృత్యుకాలే భవే ద్యది ।
ముఖే యస్య శిరే, దేహే దుర్గతి ర్నాస్తి తస్య వై ॥

తా॥ ఉసిరికాయను, తులసిని మరణకాలమునందు నోటియందును, తలమీదను, శరీరము మీదను, ఉంచుకొన్నచో ఆ మానవునకు దుర్గతి ఉండనే ఉండదని స్కాందపురాణము పేర్కొనుచున్నది.

తులసీవృక్షములోని ప్రతిభాగము మానవునికి నిత్యజీవితములో ఆధ్యాత్మికముగనో లౌకికముగనో ఎల్లప్పుడు ఉపయోగపడుచునే యుండునని ఇంతకుముందే తెలిసికొంటిమి. వండిన పదార్థమును భగవంతునికి నివేదించునపుడు తులసి దళము యొక్క ఆవశ్యకము ఎంతగానో ఉన్నదను విషయము మనకందరకూ తెలిసినదే. వండిన పదార్థమును భగవత్ ప్రసాదముగా చేయుశక్తి తులసి దళమునకు ఉన్నది. అట్లే ఏ పదార్థముతో కలుపకుండగనే కేవలము తులసీదళమునే భక్షించినను అది పాపములను పోగొట్టుటేకాక భగవదనుగ్రహమును కూడ కలిగించునని ఇప్పుడు తెలిసికొందము.

శ్లో॥ చాంద్రాయణా, త్తప్తకృచ్ఛ్రాత్, బ్రహ్మకృచ్ఛ్రాత్ కుశోదకాత్ ।
విశిష్యతే కాయశుద్ధి స్తులసీ పత్రభక్షణాత్ ॥

తా॥ శరీరమును శుద్ధిచేసికొని భగవత్ పూజాదికములను నిర్వర్తించుటకై లోకములో 1. చాంద్రాయణ వ్రతమును 2. తప్తకృచ్ఛ్రవ్రతమును 3. బ్రహ్మకృచ్ఛ్ర వ్రతమును 4. కుశోదకమును (దర్భలు ముంచిన నీటిని) ఉపయోగించుట మన కందరకు తెలిసిన విషయమే.

1. చాంద్రాయణవ్రతము. ఈ వ్రతమునందు సాధకుడు చంద్రునియొక్క అభివృద్ధికిని, క్షీణదశకును తగినట్లుగా తన ఆహారమును తీసికొనవలయును. అనగా శుక్లపక్షములో పాడ్యమినాడు ఒక ముద్దనే తినుచు, పూర్ణిమవరకు రోజుకొక ముద్దను పెంచుకొనుచు తినవలెను. అట్లే పూర్ణిమనాడు 15 ముద్దలను తిని కృష్ణ పక్షములో రోజునకు ఒక ముద్దను తగ్గించుకొనుచు వచ్చి, అమావాస్యనాడు పూర్తి ఉపవాసము చేయవలెను. ఈ విధముగా విడువకుండా 12 సంవత్సరముల కాలము ఈ వ్రతమును చేయవలెను. 2. త్రప్తకృచ్ఛ్రము అనగా శరీరమును కాల్చుకొని కష్టపెట్టుచు చేయువ్రతము. 3. బ్రహ్మకృచ్ఛ్రము అనగా బ్రహ్మజ్ఞానమును తెలుసుకొనుటకై మానవుడు పడుకష్టము. శరీరమును శుద్ధి చేయు చాంద్రాయణ

వ్రతమును 2. త్రప్తకృచ్ఛ్రము 3. బ్రహ్మకృచ్ఛ్రము ఆచరించుటవలన వచ్చెడు శరీర శుద్ధికంటెను 4.కుశోదకమును ఉపయోగించుటవలన కలుగు శరీరశుద్ధి అధికమయినది.

శ్లో॥ **తథాచ తులసీపత్రభక్షణాత్, భావవర్జితః।**

**పాపోఽ పి సద్గతిం ప్రాప్త ఇత్యే తదపి విశ్రుతమ్॥** (స్కాందపురాణము)

అట్లే పాపాత్ముడైన జీవుడు కూడ తులసీపత్రభక్షణమువలన సద్గతిని పొందునని పెద్దలును, శాస్త్రమును చాటిచెప్పుచున్నవి.

### హెచ్. త్రికాలములో తులసిని భక్షించుట, ధరించుట

తులసిని త్రికాలములలో భక్షించుటవలన, తులసిని శరీరముపై ధరించుటవలన కలుగు ఫలితములు :-

శ్లో॥ **ముఖేతు తులసీపత్రం దృష్ట్వా శిరసి కర్ణయోః।**

**కురుతే భాస్కరీ తస్య దుష్కృతస్య తు మార్జనమ్॥**

శ్లో॥ **త్రికాలం వినతాపుత్ర! ప్రాశయే త్తులసీం తు యః**

**విశిష్యతే కాయశుద్ధి శ్చాంద్రాయణశతంవినా॥** (గరుడపురాణము)

తా॥ మరణించిన ఏ జీవుని నోటియందును తలమీదను, చెవులమీదను, తులసీపత్రమును ఉండుట చూచి, అతడు మరణించిన పిదప వాని పాపములన్నింటిని యమధర్మరాజు తుడిచివేయును.

ఓ గరుత్మంతుడా! ఎవడు మూడు కాలములయందును (మూడు పూటల) తులసీదళములను భక్షించునో అతడు వందలకొలది చాంద్రాయణవ్రతములను ఆచరించుటవలన కలుగు కాయశుద్ధి కంటె, ఎక్కువ శారీరికశుద్ధిని పొందగలడు అని శ్రీమహావిష్ణువు గరుడునకు గరుడపురాణములో చెప్పినాడు.

### ఐ. తులసీభక్షణమువలన సర్వపాపములును భస్మీభూతము లగును

శ్లో॥ **భక్షితం లుబ్ధ కేనాపి పత్రం తులసిసంభవమ్ ।**

**పశ్చాద్దిష్ట్యాంత మాపన్నే భస్మీభూతం చ పాతకమ్॥**

తా॥ వేటాడి పశుపక్ష్యాదులను చంపి, మహాపాపము సంపాదించుకొనిన వేటగాడైనను, తులసీదళమును తిన్న తరువాత కాలవశమున మరణించినను అతని పాపములన్నియు భస్మీభూతములై పోవును.

### జె. ద్వాదశినాటి పారణలో తులసిని ఉపయోగించుటవలన కలుగు ఫలము

శ్లో॥ **ఉపోష్య ద్వాదశీం శుద్ధాం పారణే తులసీదళమ్।**

**ప్రాశయే ద్యది విప్రేంద్రం అశ్వమేధాష్టకం లభేత్॥** (స్కాందపురాణము)

ఓ బ్రాహ్మణ శ్రేష్ఠుడా! ఏకాదశినాడు ఉపవాసము ఉండి, ద్వాదశినాడు పారణము చేయునపుడు ఆయా పదార్థములపై తులసీదళమును వేసి, తినినచో అతనికి ఎనిమిది అశ్వమేధయాగములను చేసిన ఫలము దక్కును.

**21. ప్రాసాదవిషయమునందు తులసి ఉపయోగము ప్రసాదములో తులసిని వాడుట**

శ్లో॥ **శ్రీ మత్తులస్యా పత్రస్య మాహాత్మ్యం యద్యపీదృశమ్।**

**తథాపి వైష్ణవై స్త న్న గ్రాహ్యం కృష్ణార్పణం వినా॥**

తా॥ తులసియొక్క మాహాత్మ్యము వెనుక చెప్పిన ప్రకరణములో చెప్పబడినది. అయినప్పటికి కృష్ణార్పణము చేయకుండ ఆ తులసిని వైష్ణవులు స్వీకరింపరాదు.

**ఎ. మహాప్రసాదజనని**

శ్లో॥ **మహాప్రసాద జననీ! సర్వసౌభాగ్యవర్ధినీ।**

**ఆధివ్యాధిహరా నిత్యం తులసి! త్వం; నమోఽ స్తు తే॥**

తా॥ మనము వండిన పదార్థము కేవలము అన్నమే అగును. ఆ అన్నముపై తులసీదళమును వేసి, భగవంతునకు నివేదించినపుడు ఆ అన్నమే మహాప్రసాదమై పోవును. అన్నము ప్రసాదమగుటకు తోడ్పడినది తులసీదళమే. కనుక తులసికి మహాప్రసాదజనని అను పేరు సార్థకమైనది. అందువలననే "ఓ తులసీదేవీ! మహాప్రసాదజననీ! నిన్ను కొలిచిన సర్వులకు సర్వసౌభాగ్యములను సమృద్ధిగా ఇచ్చుదానా! ఆధులను (మానసికరోగములు) వ్యాధులను (భౌతిక రోగములు) నిత్యము తొలగించుదానా! నీకు నమస్కారము" అని తులసిని కొందరు స్తుతించుచుందురు.

**బి. నైవేద్యసమయమునందు తులసీదళములయొక్కమహిమ**

శ్లో॥ **తులసీం వినా యా క్రియతే న పూజా ।**

**స్నానం న త ద్య త్తులసీం వినాకృతమ్ ॥**

**భుక్తం న త ద్య త్తులసీం వినా కృతం ।**

**పీతం న త ద్య త్తులసీం వినాకృతమ్ ॥** (బృహన్నారదీయము)

తా॥ ఎవడయినను, ఎచ్చటనైననూ తులసిని ఉపయోగించకుండా పూజ చేసినచో, అది పూజ కానేకాదు. భగవంతున కభిషేకముచేయు నీటిలో తులసిని వేయకుండ అభిషేకము చేసినచో, అది అభిషేకము కానేకాదు. భగవంతునకు పెట్టు నైవేద్యములో తులసిని వేయనిచో, అట్టి పదార్థము నైవేద్యపదార్థము కానేకాదు. అట్లే భగవంతునకు పానీయమును ఇచ్చునప్పుడు అందులో తులసిని వేయనిచో అది పానీయమే కాదు.

**సి. తులసి-నైవేద్యవిషయమున**

శ్లో॥ **తులసీదళసంమిశ్రం హరే ర్యచ్ఛే చ్చ తత్ సదా ।**

**భగవద్దుర్లభాయా స్త త్తులస్యా మహిమాద్భుతా ।**

**సర్వశాస్త్రేషు విఖ్యాతా సంక్షేపే ణేహ లిఖ్యతే ॥** (గరుడపురాణము)

తా॥ ఎవడయినను భగవంతునకు తులసీదళములతో కూడిన పదార్థమునే ఎల్లప్పుడు నివేదనము చేయవలెను. దేవతలకు కూడ దుర్లభమైన తులసియొక్క అద్భుతమహిమలు అనేకములున్నవి. ఆ మహిమలను గూర్చి సర్వశాస్త్రముల యందు విస్తృతముగా వివరింపబడినది. అయిననూ ఇచ్చట మాత్రము సంగ్రహముగా తెలుపుచున్నాను.

తులసికి పవిత్రీకరణశక్తి కలదని మనకు తెలియును. అందువలననే తులసికి మహాప్రసాదజనని అని పేరు వచ్చినది. ఎచ్చట ఎప్పుడు ఏ పదార్థమును భగవంతునకు నివేదింపవలసియున్నను ఆ పదార్థములో తప్పక తులసీదళము వేసియే నివేదించుట ఒక పరిపాటి అయినది.

శ్రాద్ధమునందు ఉపయోగింపబడు ఆహార పదార్థముల మీదను, కవ్యము మొదలగు పదార్థముల మీదను తులసిని వేసి, పితృదేవతలకు అర్పించుటవలన వారికి అక్షయమైన తృప్తి కలుగును. అందువలన శ్రాద్ధములలోను తర్పణములలోను కూడ తులసీదళములను ఉపయోగింపవలెను.

## డి. తులసీదళదానము – మహిమ

శ్లో॥ గవా మయుతదానేన య త్ఫలం తత్ఫలం భవేత్ ।
తులసీపత్రదానేన తత్ఫలం కార్తికే సతి ॥

తా॥ దానము లన్నిటిలోను తులసీదళములను దాన మిచ్చు సంప్రదాయముకూడ ఒకటి యున్నది. ఒక్క తులసీదళమును కార్తీకమాసములో దానమిచ్చినచో, దాని ఫలము పదివేల గోవులను దానమిచ్చిన వానికి దక్కెడు ఫలముతో సమానమగును.

శ్లో॥ సుధాఘట సహస్రాణాం యా తుష్టిస్తు భవేత్ హరేః ।
సా తుష్టి ర్భవే న్నూనం, తులసీపత్రదానతః ॥

తా॥ వేలకొలది అమృతభాండంబులను హరికి సమర్పించినప్పుడు అతనికి ఎంతటి సంతోషము కలుగునో, అట్లే వేయి అమృతభాండములతో అభిషేకము చేయుటవలన. హరికి ఎంతటి ఆనందము కలుగునో ఒక్క తులసీపత్రమును దానము చేయుటవలన కూడ ఆ హరికి అంతటి ఆనందమే కలుగుననుట నిశ్చయము.

## ఇ. తులసీదళదానము

శ్రీకృష్ణతులాభారము కథలో రుక్మిణి చేతితో, త్రాసునం దుంచబడిన తులసీదళమే సాక్షాత్ శ్రీకృష్ణుని తూచగలిగిన దన్నచో దీని మహిమ నెవ్వరు కొలిచి చెప్పగలరు?

# ఏమని పిలుతునురా?

**- స్వామి ఓంకార్**

## సర్వము ఓంకారమే

శ్రీ త్యాగరాజులవారు, సంగీత విద్వాంసులేగాక, మహాభక్తులని అదరూ యెరింగి యున్నదే. వారి కీర్తనలు, కృతులు అన్నియు తెలుగులో వ్రాయబడినను, తెలుగు అక్షరము లైననూ యెరుగని తమిళులు, కన్నడులు, మళయాళీలు గూడ శ్రీ త్యాగరాజులవారి కృతులు చిన్నచిన్న తప్పులతో నైనను, పాడుచుండుట చాల ఆనందకరముగా యుండును.

ఆశ్రమ భక్తులైన, శ్రీబాలమురళీ కృష్ణులను, వారి జన్మ దినము జ్ఞాపకార్థముగా ఒక చిన్న కృతి చేసి పంపమనగా, యీ క్రింది కీర్తన ప్రేమతో వ్రాసి పంపిరి.

రాగం : రాగవర్ధిని, తాళం : రూకమ్

ప॥ గానసుధారసమే పరమానందదాయకమో మనసా

అ.ప॥ ఆ నారద హనుమదాదులు అనవరత ముపాసించే ॥గా॥

చ :- గోవర్ధన గిరిపై, గోపీమనోహరు డాల మేపుచు
మురియుచు, గో, గోపలకులను ముగ్ధులజేయు
మురళి - గానసుధారసమే పరమానంద దాయక మోమనసా౹

ఈ పై కీర్తనను, కూని రాగములతో తరచు, ఏకాంతముగా యున్నప్పుడు, నిశ్శబ్ద ఘడియలలో పాడుచుండ - తలవని తలంపుగా, శ్రీ త్యాగరాజులవారి "ఏమని పిలుతునురా" అనెడి మధురమైన కీర్తన జ్ఞప్తికి వచ్చును, నన్ను ముగ్ధునిగా జేయుచుండును.

దైవము, శివుడా, మాధవుడా, రాముడా, కృష్ణుడా, బుద్ధుడా, ఏసుక్రీస్తా, జోరాష్టరా, గురునానక్కా, కబీరుసాహెబా? ఏమని పిలుతునురా?

నిన్ను, ఏమని పిలువమందువు?

అని, నేను ఒక్కొక్కసారి, నిశ్శబ్ధఘడియలలో, ఎవ్వరూ నా చెంత లేనప్పుడు, అతనితో ముఖాముఖిగా యుండి ఏమని పిలుతునురా. అని ఆయననే అడుగుచుందును.

ఇది కొందరకు ఆశ్చర్యముగా తోచినను, ఆ నిశ్శబ్ధ ఘడియలలో ఆంతర్యవాణి యిటుల చెప్పుచున్నట్లుండును.

నా ప్రియమైన బిడ్డా! నీవు పిలిచినా, పిలువకున్ననూ నేను సదా నీ హృదయ మునకు హృదయముగా, అహర్నిశలు ఆంతర్యజ్యోతిగా, నీ హృదయ కుహరమునందే వెలుగుచుంటిని, గాన నిశ్శబ్దములో నా సన్నిధిని అనుభవించుచు ఆనందముగా, శాంతిగా యుండుము, నివృత్తి నుండి ప్రవృత్తిలోనికి రాగానే, వేషభాషలు, తాళవాయిద్యములు, భజనలు, ఉపన్యాసములు, బోధలతో, భక్తులనేక నామములతో నృత్యగానములు చేయుచుండ "ఏమని పిలుతునురా!" అని అప్రయత్నముగా, ఆంతర్యమునుండి ప్రశ్న వచ్చుచుండును.

రామా! యని పిలిచిన రాముడు అయోధ్య నుండియో దండకారణ్యము నుండియో పరుగెత్తుకొని వచ్చును. కృష్ణా! యని పిలచిన కృష్ణుడు - బృందావనము నుండి తన రాసక్రీడలను, గోవులను మేపుటగూడను మాని పిల్లనగ్రోవితో పరుగెత్తికొని వచ్చును.

బుద్ధా! యని పిలిచిన బుద్ధుడు కపిలవస్తు నుండి వచ్చును.

ఏసుప్రభువా! యని పిలిచిన క్రీస్తు బెతులహాం, జర్సులేం నుండి పరుగెత్తుకు వచ్చును.

నేను వ్యాసమును, నీలగిరి శాంతి కేంద్రములో తెల్లవారుఝామున వ్రాయుచుండ, మసీదు నుండి "అల్లాహో అక్బరు! అందరు నిద్రనుండి మేల్కోనుడు. ప్రార్థనకు రండు"

అనెడి దైవ పిలుపు వినవచ్చుచున్నది. అప్పుడు మహమ్మదు ప్రవక్త జ్ఞప్తికి వచ్చి, ఓమహమ్మదా! యని పిలువగనే. మహమ్మదు అరేబియా నుండి పరుగెత్తుకొని వచ్చుచున్న ట్లుండును. ఎవ్వరిని ఏ నామముతో సంభోదించినా అందరు నా పిలుపును గౌరవించి నావైపునకు ప్రేమతో వచ్చుచున్నట్లే యుండి, వారి సన్నిధిని అనుభవించుచు తృప్తిని బడయుచుందును. కొందరు అల్పజ్ఞులు రాముని, కృష్ణుని ముందుగా ఏల పిలచుచుంటివి. మా క్రీస్తు నేల పిలువవు అని యెగ్గుపట్టుచు శంకించి వచ్చును. పార్శీమత స్థాపకులైన జొరాస్టరుని ఏల పిలువలేదని తలచవచ్చును. మీరాబాయి, సక్కుబాయి, శారదా దేవి, పాండురంగ, పురందరదాసు, రామకృష్ణ వివేకానంద, రామతీర్థ వగైరాలు మమ్మింకను ఏల పిలువలేదని తలచుచు వేచియుండవచ్చును.

ఈ అవతారమూర్తులందరిని తృప్తి పరచుటకు, నాకు ఒక్కటే చక్కనైన రాజ మార్గము. చిన్నతనము నుండియు తట్టుచుండుటచే, అందరిని ప్రణవము, ఓంకారముతోనే పిలచుచుందును. అందరు మహాత్ములు, మహనీయులు, అవతార మూర్తులు ప్రాక్–పశ్చిమములలోయున్న భక్తులందరూ – ఓంకారములోనే యిమిడియుండిరగదా!

విశ్వప్రాణమే 'సోహం' మంత్రము, ఓంకారము 'సోహం' లోనె. విశ్వశక్తిలోనె యిమిడియున్నది. కృష్ణుని పిల్లనగ్రోవివలె, యీ శరీరమును గూడ పైనుండి క్రిందవరకు పూర్తిగా, స్వార్ధరహితముగ ఖాళీచేసి, ప్రణవగానము 'ఓం' అని పిలచిన, లోకములో యున్న ప్రవక్తలు, అవతారమూర్తులు, గానసుధాకరులు, జ్ఞానులు, భక్తులు అందరు నావైపే వచ్చుచున్నట్లు, ఆనంద పరవశత్వముతో నిండి, ఒక్కొక్కసారి యీ మహాత్ములం దరినీ, ఒకేసారి దర్శించుటచే, వుక్కిరిబిక్కిరి యైనట్లు, కొద్దిగా కంగారు పడచుందును. కించజ్ఞత్వముతో, బావిలోని కప్పవలె, కూపస్థమండూకమువలె జీవించక, విశాలమైన హృదయముతో, విశ్వప్రేమతో, సర్వములో దైవమును గాంచుచు అద్వితీయుడైన, ఆ పరమాత్మనే చీమలో, దోమలో మానవకోటి అంతలో దర్శించుచు జీవించుట ఎంతో అదృష్టము!

ఈ సందర్భములోనే, సర్వవ్యాపకత్వము, సర్వశక్తి, సర్వజ్ఞత విశ్వప్రేమను వ్యక్తపరచెడి – ఒకచిన్న అనుభవనీయమైన పూర్వగాధ జ్ఞప్తికి వచ్చుచున్నది.

శ్రీ శుకదేవులు, శ్రీ వ్యాసమహర్షి పుత్రులు. ఆయన తండ్రిని విడచి, సర్వమును సన్యసించి, అడవుల వెంట వెళ్లుచుండ, శ్రీవ్యాసులు, సర్వము తెలసియున్న పెద్దలైనను, పుత్రవ్యామోహముచే, శ్రీ శుకుని వెదకుచు, ఆయన వెళ్లిన దారిని పరుగెత్తుచు ఓశుకా! శుకా!శుకా! యని పిలుచు చుండ చెట్లు, పుట్టలు విశ్వమంతయు వ్యాసుని పిలుపునకు శుకుడు అచ్చటనే, అన్నిటింలో, అందరిలో సర్వాంతర్యామిగా యున్నట్లు సమాధానము వచ్చెనట.

సర్వములో, సర్వకాల సర్వావస్థలలో అద్వితీయుండైన ఆ దైవమునే. ఆంతర్య జ్యోతిస్వరూపునే, అఖండ సచ్చిదానంద మూర్తినే గీర్తించుచు జీవించుట ఎంతటి అదృష్టము!

విశ్వగాన సుధారసమే పరమానంద కరము! ప్రియమైన శాంతి పాఠకులారా! రండు! రండు! నేడే మనది రేపు మనదిగాదు.

ఈ పావనమైన, పవిత్రమైన క్షణమునందే ఆ విశ్వప్రభువును, ప్రణవ స్వరూపుని, హృదయపూర్వకముగా పిలచుచు యిప్పుడే, యిచ్చటనే బ్రహ్మాసాక్షాత్కారమును, నిర్వికల్పమును, పూర్ణశాంతిని పొందెదముగాక!

లోకాస్సస్తా స్సుఖినో భవంతు!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ! (శాంతి ఏప్రియల్ –1969)

# గురువాచక కోవై

**మూలం :- మురుగనార్** **వివరణ :- సాయికృష్ణ**

## మంగళాచరణము

గురువాచక కోవై అనగా గురువుయొక్క మాటల మాల అని అర్థము. గురువునుండి వచ్చేది మామూలు మాటలు కావు. ఉపదేశాలు. మనము ఆచరించి, తరించడానికి వీలయినటువంటి మాటలను ఉపదేశము అంటారు. ఇది గురువు యొక్క ఉపదేశముల మాల. మురుగనార్ అనే శిష్యుడు భగవాన్ రమణ మహర్షి భక్తులు. శిష్యులు అడిగిన ప్రశ్నలకు భగవాన్ యిచ్చిన సమాధానాలను గ్రంథస్థం చేసేవాడు. అదే ఈ గ్రంధము. తత్యవిచారణ దీని మొదటి భాగము. తత్వము అంటే స్వరూపము లేదా స్వభావము. ఇది మన ఆత్మ, భగవంతుని స్వరూప స్వభావాలను తెలియజేయడం. వేదాంతసారంలో తత్ అంటే అది, త్వమ్ అంటే నేను, అదినీవే చెప్పేది. అన్ని విచారణలసారాంశము ఆత్మవిచారణ.

మురుగనార్ ఈ గ్రంధమును తమిళంలో వ్రాసినారు. ఇది సంస్కృత శ్లోకాలలోను, పద్యాలలోను కాకుండ వాక్యాల రూపంలో వుంటుంది. కొందరు దీనిని తెలుగు లోకి అనువదించారు.

భూదేవి ఎంతో తపస్సు చేస్తే పరబ్రహ్మయైన పరమాత్మ ఒక రూపంలో భూమి మీదకు వచ్చాడు. ఆరూపమే శ్రీరమణులు. తత్వాన్ని ఉపదేశించడానికి వచ్చిన ఆయన మాటలను మన హృదయంలో భద్రపరచుకొని, వాటిని ఆచరించాలి. అవగాహన చేసుకోవాలి. అర్ధం చేసుకొని ఆచరించగలగాలి. మనుష్యులకు సత్సంగము సాధువుల ద్వారా కలుగుతుంది. సాధువులు అంటే జ్ఞానులని అర్ధము. గత జన్మలలో దైవపూజ, తీర్థయాత్రలు, జపము, తపము చేసినవారికి అప్రయత్నముగా సద్గురువు సాంగత్య భాగ్యము లభిస్తుంది. తల్లి దండ్రులు శరీరాన్ని యిస్తారు. సద్గురువు భవిష్యత్తులో ఏశరీరమురాకుండా వుండడానికి బోధ చేస్తారు. జన్మపరంపరలు రాకుండా చేస్తారు. అదే మోక్షం. ఎప్పుడూ ఆత్మనిష్ఠలో ఉండేవాడు, మనకు చక్కగా అర్ధమయేలా బోధ చేసేవాడు సద్గురువు. సద్గురువు అంటే ఆత్మ తత్వాన్ని గురించి మాట్లాడే వాడు. అని అర్థం. నిష్కామకర్మల వల్ల సద్గురువు మాటల యందు విశ్వాసము ఏర్పడుతుంది. గురువు యందు పూర్ణవిశ్వాసము గతంలో చేసిన నిష్కాను కర్మల ఫలితము వల్ల కలుగుతుంది.

అజ్ఞానుల మోహమును నశింప జేయు జ్ఞానమే "గురువాచక కోవై" యొక్క తౌత్పర్యము. శుద్ధస్వరూపమై, సమస్త వస్తువుల యొక్క హృదయమై నెలకొనియున్న ఏకైకశబ్దము ఈ 'గురువాచక కోవై' కు ప్రశస్తము, అనుగ్రహవాయకము అయిన మంగళా చరణము.

అజ్ఞానమోహములను నశింప చేసేది జ్ఞానము 'గురువాచక కోవై' జ్ఞానపూర్ణము. మోక్షమును ప్రసాదించును.

ఆద్యతత్త్వము, పూర్ణచైతన్యము అయిన ఆత్మస్వరూపము కేవలమౌన దశలో సూటిగా అనుభవగోచరమగును. అహంత అనగా మిధ్య 'నేను' యొక్క రూపము, చిదాభాసము. ఆచిదాభాసము యొక్క యదార్ధ స్వరూపమై ఆత్మ తత్త్వము విలసిల్లుచు, వెలుగుచున్నది. ఆత్మయొక్క ఈ శుద్ధ పరమార్ధస్వరూపమే మూలాధారముగా నున్నట్టి పరతత్త్వము.

ఆద్యతత్త్వము అంటే మొట్టిమొదట నున్న తత్త్వము. ఆత్మ కేవలము మౌనరూపములో నున్నది. ఆత్మ మొట్టమొదటి వ్యక్తరూపము 'నేను' నేనును చిదాభాసము అంటారు. చిత్ అంటే జ్ఞానము. అభాస అంటే లేకపోయినా ఉన్నట్లు కనిపించేది. ఆత్మలో శబ్దపరమాత్మ రూపం. నిరాధారంగా ఉన్నట్టి పరతత్వము.

మన గురుస్వరూపము హృదయములో నిద్రించకుండ నిద్రించెడి సద్వస్తువు; వెలిగింపనవసరమేలేని ఆనంద దీపమువలె హృదయము నందు తేజరిల్లెడి స్వయం ప్రకాశజ్యోతి; హృదయమజ్జనాను భవజ్ఞలకు బ్రహ్మానంద రసనిష్యంది అయిన మధుర ఫలము, ఇసుమంతము వెగలు దోపక, క్షణ క్షణ వర్ధమాన స్వాత్మలాభేచ్ఛా జనక తత్త్వము. ఆయన అనుగ్రహమే నిజమయిన సంపద.

హృద్ అంటే కేంద్రము, ఆయము అంటే ఇది. సద్వస్తువు అంటే ఆత్మ. ఆత్మ సర్వవ్యాపకమయినప్పటికి శరీరంలో అది అనుభవమయ్యేది హృదయంలో, హృదయం ఛాతీకి కుడివైపున వుండే స్థానము. ఆత్మ స్వయం జ్యోతి. మనము హృదయములోనికి మునిగి నప్పుడు బ్రహ్మానందము అనుభవంలోనికి వస్తుంది. ఆనందమే స్వరూపంగా కలిగినది బ్రహ్మానందం, అనంతమైన ఆనందము. ఈ ప్రపంచంలో మనము ఏ సుఖాన్ని అనుభవించినా అది తాత్కాలికమే. అనుభవించగా, అనుభవించగా అది వెగటును కలిగిస్తుంది. కాని ఆత్మానందము నిరంతరము ఒకే విధమైన ఆనందాన్నిస్తుంది. ఇది భగవానుని యొక్క అనుగ్రహమైన నిజమైన సంపద ఆత్మానుభవం పొందాలంటే గురువు అనుగ్రహంకావాలి. గురువు అనుగ్రహమే నిజమైన సంపద.

మురుగనారు భగవానుని ఈ విధంగా కీర్తిస్తున్నారు. ఆయన ఆసక్తికి గాని, విముక్తికి గాని అవకాశము లేని హృదయము కలవాడు. జ్ఞానరూప వైరాగ్య సుందర స్వరూపమైనవాడు, ఆత్మవిస్మృతికి ఫలముగా కలిగిన శోకమును నశింపజేసి, నన్ను తన ఆధిపత్యములోనికి తెచ్చుకొని, ఏలుకొన్నవాడు. ఆయన చరణములో సతత్త్వము యొక్క అనంతకళ్యాణ గుణ గణమండితములై, అందుకు అపూర్వనిదర్శనములుగా వెలుగొందుచున్నవి.

మనము మన స్వరూపాన్ని మరచిపోయి, శరీరమే మనమను కోవడం వల్ల మనకు శోకముకలుగుతున్నది. భగవాన్ మన అజ్ఞానాన్ని తెలియజేసి మనకు ఆత్మను గుర్తుచేస్తున్నారు. మన స్వరూపాన్ని గుర్తుచేస్తునారు. ఆత్మ కొత్తగా పొందేవికాదు. భగవాన్ గొప్పతనము ఆయనకు ఏవిషయమునందు ఆసక్తి గాని, విరక్తిగాని లేని హృదయము కలవాడు. జ్ఞానమే స్వరూపముగా కలిగినవాడు. పరిపూర్ణమైన వైరాగ్యము కలిగినవాడు. మన స్వరూపాన్ని మనకు గుర్తు చేస్తున్నవాడు. ఆయన పాదముల అనుగ్రహమే మనను జ్ఞానమార్గము లోనికి ప్రవేశింప చేస్తున్నది. జ్ఞానము, వైరాగ్యము యొక్క అర్ధము ఒక్కటే అవినాణేనికి రెండు వైపులు. వైరాగ్యము అంటే అనాత్మ విమోహము. ప్రాపంచిక విషయములపై వ్యామోహము లేకపోవడము. జ్ఞానము అంటే ఆత్మనిష్ఠలో ఉండడము.

**ఇది మంగాశాచరణం శుభారంభం**

## జప్ జీ

**గురునానక్**

అతడి నిజమైన పేరు ఓమ్
విశ్వాన్ని సృజించి, విశ్వమంతటా వ్యాపించి ఉన్నాడు
అతడు ద్వేషాలకూ, భయాలకూ అతీతుడు
అద్యంతరహితుడు, స్వయంభువు...
సత్యం అతడికి మరో పేరు
పట్టువిడవకుండా ప్రేమతో పిలిస్తే
కామితార్థాలను ప్రసాదిస్తాడు
ఆయనకేమి తిరిగి ఇవ్వగలం....
ఆయన సన్నిధిని చేరడానికి
ఆయన విని దయతలచడానికి
ఆయనను ఏ పేరును తలుస్తూ ఉండాలి?
ఓ నానక్ ఈ మాట విను
ఆయన కృప వలనే ఆయన కనిపిస్తాడు
తక్కిన పద్ధతులు చెప్పేవారివన్నీ చిలుకపలుకులు.

# ఉచిత విద్యా సంస్థల కొనసాగింపు - ఒక అభ్యర్థన

ఆరు దశాబ్దాల క్రితం 1959 సం॥లో నిరుపేద, అనాధ బాలబాలికలకు ఉచిత విద్య అందించాలన్న మహోన్నత ఆశయంతో పూజ్య స్వామి ఓంకార్ వారు, వారి అమృత హస్తాల మీదుగా తోటపల్లి శాంతి ఆశ్రమం నందు, కేవలం 20 మంది పిల్లలతో ప్రారంభించిన ఒక ప్రాథమిక పాఠశాల, బోధనా సిబ్బంది అవిరామకృషి, ఆశ్రమ భక్తుల ఆర్థిక సహకార సంపత్తుల వలన దిన దినాభివృద్ధి చెంది, అనతి కాలంలోనే ప్రభుత్వ గుర్తింపు పొంది అంచెలంచెలుగా ఒక "ప్రాథమికోన్నత పాఠశాలగా" (1974–75), తరువాత 10వ తరగతి వరకు విద్యాభోదన చేసే "ఉన్నత పాఠశాల"గా (1983–84) గుర్తింపు పొంది, 1989 వరకు కేవలం ఆశ్రమం సొంత నిధులు సమీకరిస్తూ సమర్ధవంతంగా నడపబడింది.

1989 సం॥ నుండి ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలగా అనుమతి పొంది, ప్రభుత్వం అందిస్తున్న అరకొర నిధులు సరిపడక పోయినా, సహృదయులైన ఆశ్రమ భక్తుల ఆర్థిక సహకారముతో, గత 33 సం॥లుగా సుమారు, 150 మంది బాలబాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయములు కల్పిస్తూ పాఠశాలను నిర్వహించడమే కాకుండా 20 సం॥లుగా 10వ తరగతిలో 90–100% ఉత్తీర్ణత సాధిస్తూ, గత 5 సం॥లుగా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 10వ తరగతిలో "ప్రభుత్వ ప్రగతి పుస్కారములు" అందుకొనే విధంగా, ఉన్నత విద్యా ప్రమాణాలు నెలకొల్పి పూజ్య స్వామీజీ వారి ఆశయాలకు ఆకాంక్షలకు సార్ధకత చేకూర్చుడంలో సఫలీకృతులయ్యారు.

ఆశ్రమ ప్రాఠశాల పూర్వ విద్యార్థులు ఎందరో ఉన్నత విద్యనభ్యసించి, మంచి హోదాగల ఉన్నత పదవులు అలంకరించి స్థిరపడడం ఎంతైనా గర్వించదగిన విషయం.

ఎయిడెడ్ పాఠశాల నిర్వాహణ విషయంలో, ఈ మధ్య మారిన ప్రభుత్వ విది విధానాల వలన, మరియు ఎయిడెడ్ పాఠశాలలకు ప్రభుత్వ నిధుల ఉపసంహరణ వలన, ఆశ్రమ పాఠశాలను ఇకపై పూర్తిగా ఆశ్రమనిధులతోనే నిర్వహించుకొనవలెను, లేనిచో ప్రత్యామ్నాయంగా పాఠశాలను నిర్వాహణ నిమిత్తం, స్థలము మరియు భవనాలతో సహా పాఠశాలను ప్రభుత్వానికి ధారదత్తం చేయవలసిన సంకట పరిస్థితి ఏర్పడింది.

ఇటువంటి సందిగ్ధావస్థలలో, స్వామి ఓంకార్ వారి ఆశయ సాధనయే ప్రథమ కర్తవ్యంగా భావించే పూజ్య మాతాజీ ప్రగాఢమైన ఆత్మ విశ్వాసంతోను, ఆశ్రమ భక్తుల సహకారముపై అపార నమ్మకముతోను ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితిలలోనైనా పాఠశాలను ఆశ్రమ నిధులతో నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నారు.

**ఈ సందర్భంగా పూజ్య స్వామీజీ పేద పిల్లలకు ఉచిత విద్య అందించడం పై వారికి గల అమితమైన మక్కువ, వారి ఆశయ సిద్ధికి, ఆశ్రమ భక్తులుగా మన నుండి వారు ఆశించి ఆదేశించిన వాటి గురించి స్వామీజీ ఆత్మకథలో స్వయంగా ప్రస్తావించిన ఈ క్రింది విషయములు, మనం ఇప్పుడు పునఃశ్చరణ చేసుకొనుట ఎంతైనా ముదావహము.**

**ఎందరో దాతలు ముందుకు వచ్చి, కేవలం వారి ధనాన్ని మాత్రమే కాకుండా వారి ప్రేమ, దయ, ప్రార్థనలు, సేవలు అందించి ఆదర్శవంతమైన గురుకులాన్ని ప్రయోగాత్మకంగా నడిపించాలనే నా కలను సాకారం చేశారు.**

**"ఆశ్రమంలో గురుకులమునకు బీజము వేశాము అది నా చిరకాల మయిన కల. దానిని మీకు అందచేయటం నా కర్తవ్యం అది ఒక పెద్ద వట వృక్షముగా మారి, తూర్పు పడమర దేశాలలోని, అన్ని మతములకు చెందిన విద్యార్థులందరికి చల్లని నీడను ప్రసాదించే వరకు మీకు దానిని జాగ్రత్తగా సంరక్షించాలి"**

**–స్వామీ ఓంకార్ (ఆత్మకథ – 58 అధ్యాయం)**

పూజ్య స్మామీజీ ప్రస్తావించిన వారి ఆశయాలు మేరకు, ఉచిత విద్య, పాఠశాల నిర్వహణ, ఆయా సంస్థల, సంరక్షణ, మన గురుతర బాధ్యతగా భావించి పూర్తిగా ఆశ్రమ నిధులతో నిర్వహించాలని పూజ్యమాతాజీ అభిలాష, దృఢ సంకల్పం.

సుమారుగా 150–200 మంది విద్యార్థులు గల పాఠశాల నిర్వాహణకు, జీతభత్యములు నిమిత్తం నెలకు రూ॥ 70,000/– కావలసి వస్తుంది. ప్రభుత్వ ఎయిడ్ నిలుపుదల వలన ఈ వ్యయం పూర్తిగా ఆశ్రమ నిధుల నుండి వెచ్చించవలసి వస్తుంది.

విద్యార్థులకు ఉచిత వసతి మరియు భోజన సదుపాయములు ఇప్పటికే, భక్తుల విరాళాల నుండి ఆశ్రమ నిధుల నుండి కల్పించ బడుచున్నవి.

ఈ పరిస్థితిలో, పూజ్య మాతాజీ, సంకల్ప సాకారానికి, ఒక బృహత్కరమైన "శాశ్వత విద్యాదాన పథకం" ప్రారంభించి, దాని ద్వారా సేవాతత్పరులు, సహృదయులైన ఆశ్రమ భక్తుల నుండి విరాళములు సేకరించి, "ప్రత్యేక విద్య మరియు పాఠశాల నిర్వాహణ నిధి" ని సమకూర్చి ఉచిత విద్యా విధానంలో పాఠశాలను నిరాటంకంగా కొనసాగించాలని భావిస్తున్నాము.

ఈనాటి వరకు, అన్నదానము, గో–సంరక్షణ వంటి ఎన్నో బృహత్కర కార్యక్రమాలకు సహృదయంతో స్పందించి, భూరి విరాళాల ద్వారా సహకార సంపత్తులనందించి, విజయవంతం చేసిన ఆశ్రమ భక్తులందరిని, ఈ సంకట సమయములో, పాఠశాల నిర్వాహణకు వారి వంతు ఆర్థిక సహకారం అందించవలసినదిగా, కృతజ్ఞతా భావముతో, వినమ్రముగా అభ్యర్థిస్తున్నాము.

**శ్లో॥ అన్నదానం మహాదానం, విద్యాదానమ్ అతః పరమ్**
**అన్నేనక్షణిక తృప్తిః యావజ్జీవం తు విద్యయా ॥**

తా॥ "అన్ని దానములకన్న అన్నదానం గొప్పది, విద్యాదానం దాని కన్నా గొప్పది; అన్నదానం కొద్ది గంటలకే తృప్తినిస్తుంది, కాని, విద్యాదానం పొందిన వారు, జీవితాంతం తృప్తి (లాభం) పొందుతారు.

ఈ బృహత్కార్యములో భాగస్వాములు కాదలచిన సహృదయ ఆశ్రమ భక్తులు, ఔత్సాహిక దాతలు, వారి విరాళములను ధనరూపంలో గాని, చెక్కు లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.

Our Bank Detalis

| | |
|---|---|
| A/C No. | : 11003309435 |
| Bank | : State Bank of India |
| Branch | : Kathipudi |
| IFSC Code | : SBIN0014774 |

మీరు ఏ విధంగా పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఈ-మెయిల్ ద్వారా లేదా మొబైల్ నెం. **8688039717, 7382009962** కు మీ పేరు, చిరునామా, మీ మొబైల్ నెంబరు తెలుపగలరు.

విదేశములలో వుండు ఆశ్రమ భక్తులు, విరాళములు ఈ క్రింది FCRA (Foreign Contribution Regulation Act.) బ్యాంకు అకౌంటుకు తమ యొక్క నివసించే ప్రాంతములోని తమ బ్యాంకు అకౌంట్ నుండి ఆ దేశ కరన్సీలో పంపగలరు. పంపిన పిదప వివరములు srisanthiashram@gmail.com అనే మెయిల్ ఐడికి తప్పకుండా పంపవలెను.

| | |
|---|---|
| బ్యాంకు పేరు | : State Bank of India,<br>11, Sansad Marg, New Delhi - 110001. |
| A/C Namre | : The Mission of Peace |
| FCRA A/C No. | : 40127798428 |
| Swift Code | : SBININBB104. |

**మీరు అందజేయు విరాళములకు సెక్షన్ 80జి క్రింద ఇన్‌కమ్‌టాక్స్ రాయితీ కలదు.**

* లోనికి తరచి మధించి చూడు. తన దివ్యవైభవంతో భగవానుడు సాక్షాత్కరిస్తాడు. ఆదైవ శక్తి పరిచయమయ్యాక ప్రకృతి శక్తులన్నీ నీ కనుసన్నలలో ఉంటాయి.

**శ్రీ పరమహంస యోగానంద**

# దాతలకు విజ్ఞప్తి

దివ్యాత్మ స్వరూపులకు సూచన. శ్రీ శాంతి ఆశ్రమమునకు విరాళము ధన రూపంలో / చెక్కు / ఎస్.బి.ఐ, కత్తిపూడి, అకౌంట్ నెం. 11003309435కు IFSC Code : SBIN0014774 ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. మీ విరాళములకు ఇన్‌కమ్‌ట్యాక్స్ 80జి రాయితీ కలదు. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఇమెయిల్ ద్వారా లేదా మొబైల్ నంబరు 7382009962కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు.

# శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

శాంతి పత్రిక ప్రతినెలా 1,2 & 3 తేదీలలో పోస్టు చేయబడును.

సం॥ర చందా రూ. 100/-, జీవిత చందా రూ. 1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే), ఎమ్.ఓ/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కత్తిపూడి అకౌంట్ నెం. 11003309435, ఆన్‌లైన్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

ఎమ్.ఓ.ఫారమ్‌లో దిగువ ఫర్ కమ్యూనికేషన్ భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.

చందాకాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొనవలెను. మీ అడ్రస్ మార్పు జరిగితే, ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి. చందా వివరములు తెలుపని యెడల సొమ్ము విరాళముగా జమచేయబడును.

కార్యదర్శి, శ్రీ శాంతి ఆశ్రమం (పోస్ట్)
వయా శంఖవరం - 533 446, తూ.గో.జిల్లా

# విన్నపము

విదేశములలో వుండు ఆశ్రమ భక్తులు విరాళములు ఈ క్రింది ఎఫ్.సి.ఆర్.ఎ (Foreign Contributions Regulation Act) బ్యాంక్ అకౌంట్‌కు తమ యొక్క నివసించే ప్రాంతములోని తమ బ్యాంక్ అకౌంట్ నుండి ఆదేశ కరెన్సీలో పంపగలరు. పంపిన పిదప వివరములు srisanthiashram@gmail.com అనే మెయిల్ ఐడికి మరియు mattavvs07@gmail.com కి తప్పకుండా పంపవలెను.

బ్యాంకు పేరు :State Bank of India, 11 Sansad Marg, New Delhi-110001

A/c Name : THE MISSION OF PEACE - FCRA A/c No : 40127798428

Swift Code : SBININBB104

**1. మాతృ ఆశ్రమం**
శ్రీ శాంతి ఆశ్రమము
తోటపల్లి కొండలు, పిన్ : 533 446.
వయా శంఖవరం, తూ.గో.జిల్లా.
సెల్ : 7382009962
రిసెప్షన్ : 6305349677
e-mail:srisanthiashram@gmail.com

**2. విశాఖ : శాంతి ఆశ్రమము**
లాసన్స్‌బే, పెదవాల్తేరు – 530 017
విశాఖపట్నం.
ఫోన్ : 0891 – 2538689
e-mail : srisanthiashramvsp@gmail.com

**3. విశ్వశాంతి క్షేత్రం**
కైలాసగిరి, విశాఖపట్నం

**4. కోటగిరి శాఖ**
పీస్ సెంటర్, డార్‌మోనా రోడ్,
కోటగిరి – 643217, నిలగిరి జిల్లా.
తమిళనాడు.
ఫోన్ : 04266–271945
e-mail : vsvmsktg@yahoo.com
vsvmsktg@gmail.com

**5. కాకినాడ శాఖ**
శాంతి ఆశ్రమము, అశోక్ నగర్
కాకినాడ – 533 004.
తూ.గో.జిల్లా

**6. పిఠాపురం శాఖ**
స్టువర్టు పేట,
పిఠాపురం–533 450. తూ.గో.జిల్లా.

**Website : www.srisantiashram.org**

# కార్యక్రమములు - మాతృ ఆశ్రమం

**ది 10–6–2022(శుక్రవారం) :** స్వామి ఓంకార్ 41వ పుణ్య ఆరాధన సందర్భంగా ఉ॥ 7.00 గం॥లకు స్వామిజీ పాదుకా అష్టోత్తర శతనామార్చన (ఓంకార్ మందిరం)

# దైవ సాముజ్యం

**ది. 2–5–2022 (సోమవారం)** గొల్లపూడి వేంకటేశ్వరరావు గారు. గ్రొల్లప్రోలు వాస్తవ్యులు, స్వర్గస్థులయినారు. వీరు ఆశ్రమభక్తులు. ఆశ్రమ అభివృద్ధికి వీరు ఇతోధికాంగా సహాయసహకారములు అందించారు వీరి కుంటుంబము. ఈ బాధనుండి త్వరగా కోలుకోవాలని ఆశ్రమంలో ప్రార్ధనలు జరుపబడినవి.

సముద్రము ప్రార్ధించుచున్నది. తనలోని ప్రతిఅలయు ఒక ప్రార్ధనగా చేసికొని సముద్రము నిరంతరము ప్రార్ధించుచుండ "ఓ వెర్రిమానవుడా! నీ ప్రతిఆలోచనను ఒక ప్రార్ధనగా చేసికొని–సర్వవ్యాపి, సర్వజ్ఞుడు, సర్వాంతర్యామియైన దైవమునేల పూజింపవు! అని నా అంతరాత్మ సదా చెప్పుచుండును. దానితో ఏకీభవించుటకై తరచు సముద్రతీరమునకు వచ్చి' సముద్రముతోకలసి, నేనుగూడ నాభావములను ప్రార్ధనలుగా చేయ ప్రయత్నించుచుందురు.

**– స్వామి ఓంకార్**

# శాశ్వత అన్నదానం

1. శ్రీ వేలుపల్లి సత్యనారాయణ గారు (హైదరాబాద్) 10,116/-
వీరి తండ్రి గారు శ్రీ వి. శంకరం గారి జ్ఞాపకార్థం
2. శ్రీ కోలా శ్రీనివాస్ గారు (కాకినాడ) 8000/-
వీరి తల్లిగారు శ్రీమతి కోలా ఆదిలక్ష్మి గారి జ్ఞాపకార్థం
3. శ్రీ మాదిరెడ్డి శివప్రసాద్ గారు (కాకినాడ) 20,000/-
వీరి తల్లిదండ్రులు శ్రీమతి ఎమ్. చంద్రమతి గారు,
శ్రీ ఎమ్. సత్యనారాయణ గార్ల జ్ఞాపకార్థం ఇది వరలో ఇచ్చిన దానికి అదనంగా
4. శ్రీమతి చలగళ్ళ ద్రౌపతి & శ్రీ సత్యనారాయణ గార్లు (పెద్దాపురం) 5,000/-
వీరి తండ్రి గారు చిరట్ల అచ్యుత రామయ్య చౌదరి గారి జ్ఞాపకార్థం
5. శ్రీమతి రెడ్నం చంద్రమతి గారు (హైదరాబాదు) 10,000/-
వీరి భర్త గారు శ్రీ ఆర్. నర్సింహరావు గారి జ్ఞాపకార్థం
6. శ్రీమతి కొర్లేపర సత్యవతి గారు (శాంతి ఆశ్రమం) 5,000/-
వీరి భర్త గారు కె. బంగార్రాజు గారి జ్ఞాపకార్థం
7. శ్రీ ఎ. అభినవ్, ఎ. రాజీవ్ గారు (చీరాల) 10,000/-
వీరి తండ్రి గారు శ్రీ అవ్వారు పరబ్రహ్మ శివ నాగేశ్వరరావు గారి జ్ఞాపకార్థం

## విరాళములు

1. శ్రీ మర్రి కృష్ణారెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ & చారిటబుల్ ట్రస్ట్ 36,000/-
(సికింద్రాబాద్) విద్యాఖర్చుల నిమిత్తం
2. శ్రీ కోలా సత్యనారాయణ మూర్తి గారు (శాంతి ఆశ్రమం) 50,000/-
విద్యాఖర్చుల నిమిత్తం
3. శ్రీ జె.ఎ. శాస్త్రి గారు (సికింద్రాబాద్) గోగ్రాసం నిమిత్తం 10,000/-
4. శ్రీ బంగారు విష్ణురాం జతిన్ గారు (హైదరాబాద్) 10,000/-
గో సంరక్షణ నిమిత్తం
5. శ్రీమతి జి.బి.ఎస్. లక్ష్మిగారు (విశాఖపట్నం) 5,000/-
వీరి మనుమరాలు చి॥ సుధీక్షగారి పుట్టినరోజు సందర్భముగా

6. శ్రీ కె. అశోక్ గారు (విశాఖపట్నం) 10,000/-

7. శ్రీ రామచంద్ర చైతన్య గారు (ఋషికేష్) 50,000/-

8. శ్రీ ఎమ్. విశ్వనాథరావు గారు (విశాఖపట్నం) 5,000/-
చి॥ దివ్య (యు.ఎస్.ఎ) గారి పుట్టినరోజు సందర్భముగా అన్నదానం

9. శ్రీ గ్రంధి సూర్యారావు గారు , శ్రీమతి జి. రేఖాగారు (విజయనగరం) 8,000/-
వీరి కుమారుడు చి॥ ఉదయ్ గారి పుట్టినరోజు సందర్భముగా అన్నదానం

10. శ్రీమతి వసంత భరతుల గారు (న్యూఢిల్లీ) 1,06,960/-
సోలార్ పెన్సింగ్ నిమిత్తం

11. శ్రీ కొల్లి రామకృష్ణ గారు (కాకినాడ) 7,000/-

12. శ్రీ ఎ. సురేంద్రనాథ్ గారు శ్రీమతి శిరీష గారు 5,000/-
వీరి ఆరోగ్యం కోరుతూ అన్నదానం

13. శ్రీ సానిపిని వీర్రాజు గారు, శ్రీమతి వీర రాఘవమ్మ గారు 5,000/-
(వేట్లపాలెం) విద్యాఖర్చుల నిమిత్తం

14. శ్రీ జి.వి.వి. సుబ్బారావు గారు (కాకినాడ) గోగ్రాసం నిమిత్తం 5,000/-

15. శ్రీ డి. సూర్యనారాయణ గారు (కాకినాడ) 3,000/-

16. శ్రీ పుప్పాల లక్ష్మీదేవి గారు (పెద్దాపురం) 5,000/-
వీరి సోదరుడు శ్రీ పి.వి.వి. భగవాన్ గారి జ్ఞాపకార్థం అన్నదానం

17. శ్రీమతి దూళిపూడి దుర్గమ్మ గారు (శాంతి ఆశ్రమం) 1,00,000/-
వీరి భర్త గారు శ్రీ డి.వి.ఆర్. ఆంజనేయులు గారి జ్ఞాపకార్థం
విద్యాఖర్చుల నిమిత్తం

18. శ్రీమతి డా॥ కె. శాంతి గారు (హైదరాబాద్) 5,000/-
వీరి తండ్రి గారు శ్రీ కోలా సుబ్బారావు గారి
జ్ఞాపకార్థం అన్నదానం

19. శ్రీ మర్రి కృష్ణారెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ & 36,000/-
చారిటబుల్ ట్రస్ట్ (సికింద్రాబాద్) అన్నదానం నిమిత్తం

This Periodical is Registered with Registrar of Newspapers, New Delhi Vide R.No. 3447/57, Dt. 18-12-20 Permitted to Post Under Concessional Postage Vide AP/KD-24/2021-2023

# SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS


1. Auto Biography of Swami Omkar (2 Volumes) .......... Rs. 150/-
2. Life and Teachings of Swami Omkar .......................... Rs. 10/-
3. Soham .................................................................. Rs. 10/-
4. Cosmic Fast ..........................................................Rs. 20/-
5. Meditation...............................................................Rs.10/-
6. Om Japa ................................................................Rs.10/-
7. Control of Mind ......................................................Rs.30/-
8. Cosmic Flashes .....................................................Rs.10/-
9. In the Hours of Silence ........................................... Rs.10/-
10. The Soul of Omkar ................................................Rs.10/-
11. How I learned English ............................................Rs.10/-
12. Reincarnation of my Little Sister ..............................Rs.10/-
13. God Realization Now and Here ................................Rs.10/-
14. Mystic Prayers and Poems .......................................Rs.20/-
15. The Divine Voice of Omkar .......................................Rs.40/-
16. Auto Biography of Omkar (Revised Edition) ..............Rs.100/-
17. Petals of Peace .....................................................Rs.20/-
18. The Story of my life and Work ..................................Rs.10/-
19. Priceless legacy of Swami Omkar ..............................Rs.10/-
20. The Four Initiations ................................................Rs.10/-
21. Musings ...............................................................Rs.20/-
22. Peace Prayer .........................................................Rs.20/-



THE MISSION OF PEACE

శ్రీ శాంతి ఆశ్రమము

పోస్టు : శాంతి ఆశ్రమము

(వయా) శంఖవరం - 533 446.

తూ॥గో॥జిల్లా., (ఆ.ప్ర.)

ఫోన్ : 7382009962

email:srisanthiashram@gmail.com

www :www.srisantiashram.org


Printed Book

To

Printed by Padmanabha Offset Printers and Published by Swamini Vinamrananda on behalf of The Mission of Peace Sri Santi Ashram and Printed at Padmanabha Off-set Printers, Kakinada - 533 004 Cell : 93979 50719 and Published at Thotapalli Hills 533 446 Ph : 7382009962 Editor : Swamini Vinamrananda.